# అథ వస్త్రవిధిః.

కృష్ణః॥ శ్లో॥ అష్టహాస్తం నవం శ్వేతం సదశం ధౌతమంబరం । శుక్లంచ ధారయేద్విద్వాన్ సర్వకర్మసుపావనం । శ్రుతిస్మృతి ప్రమాణేన గ్రాహ్యంవస్త్రంచధారయేత్ । షట్కర్మనిరతోఽగ్రాహ్యం వస్త్రంతత్తునధారయేత్ । అగ్రాహ్యమితిచ్ఛేదః ॥ వసిష్ఠః ॥ అపవిత్రపటోనగ్నో నగ్నశ్చార్ధపటస్మృతః । నగ్నశ్చమలినోద్వాసీ నగ్నఃకౌపీనవానపి। కాషాయవసనోనగ్నో నగ్నశ్చానుత్తరీయవాన్। అంతఃకచ్ఛో బహిఃకచ్ఛో ముక్తకచ్ఛస్తథైవచ । సాక్షాన్నగ్నస్స విజ్ఞేయో దశనగ్నాఃప్రకీర్తితాః । ద్వ్యంగుళంచతురంగుళం వ్రొత్తరీయంపట్టనిర్మితమ్ ॥ కాషాయంకృష్ణవస్త్రంచ మలినంకేశదూషితం। ఛిన్నాగ్రంచోపవస్త్రంచ కుత్సితంధర్మతోవిదుః ॥ హారీతః ॥ నగ్నః కాషాయవాసాస్స్యాన్నగ్నః కౌపీనకేవలః । నగ్నస్సంధితవస్త్రశ్చ

నగ్నోనిర్దశవస్త్రకః । యాజ్ఞవల్క్యః । దగ్ధంజీర్ణంచమలినం మూషకోపహతంతథా । ఖాదితం గోమహిష్యాద్యై స్తత్త్యాజ్యం సర్వదా ద్విజైః । నీలీరక్తంతుయద్వస్త్రం దూరతఃపరివర్జయేత్ । స్త్రీణాం క్రీడార్థసంయోగే శయనీయేనదుష్యతి । పాలనా ద్విక్రయాచ్చైవ తద్వృత్తేరుపజీవనాత్ । అపవిత్రోభవేద్విప్రః త్రిభిఃకృచ్ఛ్రైర్విశుధ్యతి । నీలీరక్తంయదావస్త్రం విప్రస్స్వాంగేషుధారయేత్ । తంతుసంతతిసంఖ్యాబ్దా న్వసేద్యమపురేధ్రువమ్ ॥ కంబళే పట్టసూత్రేచ నీలీదోషోనవిద్యతే । స్త్రియావస్త్రంనదాత్యాజ్య మన్యవస్త్రంవివర్జయేత్ । అధౌతంకారుధౌతంచ పూర్వేద్యుర్ధౌతమేవచ । త్రయమేతదసంబంధం సర్వకర్మసువర్జయేత్ । ఈషద్ధౌతంస్త్రియాధౌతం శూద్రధౌతంతథైవచ । అధౌతం తచ్చవిజ్ఞేయం శుష్కం దక్షిణపల్లవైః ॥ అప్సునోపీడయేద్వస్త్రం సర్వదాద్విజసత్తమః। ఖట్వాయాశ్శుష్కముపరి తద్వస్త్రంచనధారయేత్ । ధౌతంచతుర్గుణంకృత్వా భూమావస్త్రం నిపీడయేత్ । వామకోష్ఠేతునిక్షిప్య ద్విరాచమ్య విశుధ్యతి । ప్రాగగ్రముదగగ్రంవా ధౌతవస్త్రం ప్రసారయేత్ । ప్రత్యగ్దక్షిణయోఃకృత్వా పునస్స్నానంవిధీయతే । ఏకవస్త్రోనభుంజీయా న్నకుర్యాద్దేవతార్చనం । నకుర్యాత్పితృకర్మాణి దానహోమజపాదికమ్ । చంద్రికాయాం । స్నానందానంజపంహోమం స్వాధ్యాయంపితృకర్మచ । నైకవస్త్రోద్విజఃకుర్యా చ్ఛ్రాద్ధభోజనసత్క్రియాః ॥ వసిష్ఠః । ఖండవస్త్రావృతశ్చైవ వస్త్రార్ధప్రావృతస్తథా । వచనంతస్య నగ్రాహ్యం శ్వానోచ్ఛిష్టం హవిర్యథా ॥ అష్టహస్తం నవంశ్వేతం సదశంనాన్యధారితం । అహతంతద్విజానీయా త్సర్వకర్మసుపావనమ్ । దక్షిణోత్తరయోఃకట్యోః కచ్ఛంబధ్నాతియోద్విజః । నాభౌచవామకుక్షౌచ పృష్ఠేచైవయథాక్రమమ్ ॥ సద్యఃప్రక్షాళితంవస్త్ర మభావే శుష్కవాససః । వాతేనోత్తపనంకృత్వా సప్తధౌతచ్చధారయేత్ ।

తా॥ ఇట్లు స్నానవిధిని చెప్పి తరువాత వస్త్రవిధిని చెప్పుచున్నారు. బ్రాహ్మణుడు సంధ్యావందనాది కర్మలందు ఎనిమిదిమూరలు బారుగలదియు, తెల్లనిదియు, అంచులు కమ్మలు గలదియు, ఉతికి యెండవేసినదియు, అగు వస్త్రమును ధరించవల

యను. శ్రౌతస్మృతులందు చెప్పఁబడిన వస్త్రమునే గ్రహించవలయును గాని నిందిత
వస్త్రమును ధరించగూడదు. నగ్నుఁడై యేకర్మను జేయగూడదు. నగ్నుఁడనఁగా
వస్త్రవిహీనుఁడు ఈ నగ్నత్వము కేవలము వస్త్రములేకయేగాక యింకా కొన్నివిధ
ములుగా నుండును. అవన్నియు [illegible]తములేను. ౧ అపవిత్రమైన వస్త్రమునుధరిం
చినవాడు నగ్నుడు, ౨ తడిబట్టను ధరించినవాడు నగ్నుడు, ౩ మలినవస్త్రధారినగ్నుడు
౪ గోచిని ధరించినవాడు అనఁగా వస్త్రమును ధరించక గోచినిమాత్రమే ధరించిన
వాడు నగ్నుడు, ౫ కాషాయవస్త్రమును ధరించిన గృహస్థు నగ్నుడు, ౬ ఉత్తరీయ
మును ధరించనివాడు నగ్నుడు, ౭ [illegible]తఃకచ్ఛముగలవాడు నగ్నుడు, ౮ బహిఃకచ్ఛము
గలవాడు నగ్నుడు, ౯ కచ్ఛములేని[illegible]డు నగ్నుడు, ౧౦ వస్త్రములేనివాడు నగ్నుడు.
౧౧ చినిగిన వస్త్రమును కట్టి ధరించినవాడు నగ్నుడు. ఈ నగ్నములు పదకొండును
నిందితములు. ౨, ౩ అంగుళములు వెడల్పుగల పట్టుతో చేయఁబడిన పట్టిక ఉత్తరీయ
మగును. కాషాయవస్త్రము, నల్లనివస్త్రము, మలినవస్త్రము, వెంట్రుకలుగలవస్త్రము,
చివర చినిగినవస్త్రమును నిందితములు. దగ్ధమైనదియు, జీర్ణించినదియు, మాసినదియు,
మూషకములచే కొట్టబడినదియు, గోవులు మేకలు మొదలగునవి భక్షించగా మిగిలి
నదియు, వస్త్రమును ధరించగూడదు. నల్లవస్త్రము, రక్తవస్త్రము నిందితము.
సువాసినీ స్త్రీ[illegible]సమాత్రము విలాస[illegible]మందు ధరించతగి[illegible]. గాని వారికిన్ని ఆచార
కాలమందు పనికిరాదు. అట్టి రక్త కృష్ణ వస్త్ర[illegible]ను యుంచుకొనరాదు. అమ్మ
రాదు. అవిక్రయధనముతో జీవించరాదు. ఇట్టి కార్యములుచేసిన బ్రాహ్మణుఁడు
మూఁడు కృచ్ఛ్రములు చేయవలెను. బ్రాహ్మణుఁడు నల్లనిదిగాని యెర్రనిదిగాని వస్త్ర
మును ధరించినయెడల ఆవస్త్రమందెన్ని దారములుండునో అన్నిసంవత్సరముల
కాలమువఱకు యమలోకమందుండును. కంబళికిన్ని పట్టుసూత్రమునకున్ను నీలత్వ
దోషములేదు. స్త్రీధరించిన వస్త్రమునుగాని, అన్యధారితవస్త్రమునుగాని ధరించ
గూడదు. ఉతకనిదియు, చాకలివానిచేత నుతకబడినదియు, పూర్వదినమందుతికినదియు,
అగు వస్త్రమును ధరించి కర్మల [illegible]యుఁగూడదు. కొంచముగా నుతకబడినదియు,
స్త్రీలచేత నుతకఁబడినదియు, శూద్రునిచేత నుతకఁబడినదియు వస్త్రము అధౌతమనఁ
బడును. మఱియు అంచులు కన[illegible]లేనిది అధౌతమనఁబడును. అధౌతవస్త్రము
నిందితము. బ్రాహ్మణుఁడు జలమందు వస్త్రమును పిండగూడదు. మంచముమీద
యెండవేయగూడదు. అట్టి వస్త్రమును ధరించగూడదు. తడిసిన వస్త్రమును స్థలమందు

నాలుగుమడతలు పెట్టి పిండవలెను. ఆవస్త్రమును యెడమచేతి మోచేయిక్రిందనుంచి ఆచమించవలెను. తడిబట్టను తూర్పుచివరలుగగాని యుత్తరాగ్రముగగాని ఆరబెట్టవలెను. దక్షిణ పశ్చిమాగ్రముగా నుంచినయెడల తిరిగి తడిపి ఆరవేయవలయును. ఏకవస్త్రములో భుజింపరాదు. దేవపూజ చేయరాదు. పితృకర్మ నాచరించగూడదు. దాన హోమ జపాదులు చేయగూడదు. స్నానము చేయరాదు. స్వాధ్యాయము చేయరాదు. శ్రాద్ధభోజనముం జేయరాదు. సగముగాని కొంతగాని ఖండితముగానున్న వస్త్రమును కప్పుకొన్నవాని మాటను కుక్కచేత భుక్తమై మిగిలినపదార్థమువలె విడువవలయును. దాసమునకు యెనిమిదిమూరలు పొడవుగలదియు, నూతనమైనదియు, తెల్లనిదియు, అంచులు కమ్ములు గలదియు, అన్యులచేత ధరించబడినది గానిదియు, అగు వస్త్రము యోగ్యము. దీనికి అహతమని నామము. పూర్వము కచ్ఛలు చెప్పబడినవి. వాటిని యిచ్చట విస్తరించుచున్నాడు. కుడియెడమల డొక్కలందు రెండుకచ్ఛములు, మూండవది నాభియందును, దానికి యెడమప్రక్కనున్నూ, పృష్ఠభాగమందున్నూ మూండుకచ్ఛములు మొత్తము పంచకచ్ఛము లుండవలయును. ఈకచ్ఛములు లోపలను నుండరాదు. చాలా బయటనుండరాదు, కేవలము తేపండానుండరాదు. సంధ్యాదికర్మలందు ఉతికి యెండించిన వస్త్రములేనపుడు ఆర్ద్రవస్త్రమును యేడుపర్యాయములు వాతమను గాలిచే ఝాడించి ధరించవలెను.

## అథ ఆర్ద్రవస్త్రనిష్పీడనమ్.

శ్లో॥ స్నానంకృత్వార్ద్రవస్త్రస్తు త్యజేన్నద్యామధోద్విజః । గృహేతుస్నానకంకృత్వా విసృజేదేతదూర్ధ్వతః ॥ స్నానంకృత్వా ఉత్తార్ద్రవస్త్ర ముత్తరీయకమూర్ధ్వతః । ధృతవస్త్రమధఃకుర్యా దాచమ్యచపునర్ద్వయమ్ ॥ యోగీశ్వరః ॥ నోత్తరీయమధఃకుర్యా న్నోపర్యాధస్థమంబరం। అజ్ఞానాద్యదికుర్వీత పునస్స్నానేనశుధ్యతి। ధృత్వా వస్త్రంవిధానేన కరేవామనిధాయతత్ । ఆర్ద్రవస్త్రం ద్విరాచమ్య నిష్పీడ్యపునరాచమేత్ ॥ తథాచస్మృతిః । నిష్పీడ్యవస్త్రమాచమ్య తతస్సంధ్యాముపాసయేత్ । మధ్యాహ్నే తర్పణాదూర్ధ్వం వస్త్రనిష్పీడనంభవేత్ ॥ నద్యాదిస్నానతో గేహే స్నానవస్త్రం సదా ద్విజః । స్వయమేవతునిష్పీడ్యం స్త్రియావాన్యేనదోషభాక్ । ద్వావ

శ్యాంపంచదశ్యాంచ సంక్రాంతౌ శ్రాద్ధవాసరే। వస్త్రంనిష్పీడయే న్నైవ నచక్షాళేనియోజయేత్ ॥

తా॥ స్నానముచేసి నదులందు క్రిందుగాను గృహమందు పైగాను స్నానవస్త్రమును విడువవలెను. స్నానానంతరము ఆర్ద్రవస్త్రములలో నుత్తరీయమును పైగాతీయవలెను. కట్టువస్త్రము క్రిందిగా తీయవలెను. అట్లుగాక యుత్తరీయమును క్రిందిగాను కట్టువస్త్రమును పైగాను తీసినయడల తిరిగి స్నానము చేయవలయును. ఆర్ద్రవస్త్రమును వామకరమందుంచి ఆచమించి తరువాత పిడిచి తిరిగి ఆచమనము చేయవలెను. ప్రాతఃకాలమందు స్నానవస్త్రములను పిడిచినతరువాత సంధ్యావందనాదులాచరించవలెను. మధ్యాహ్నమందు సంధ్యావందనము, తర్పణము చేసినతరువాత పిడువవలెను. తర్పణము అగువఱకు స్నానవస్త్రమును తీరమందుపిండకుండా నుంచి తర్పణముకాగానే పిండవలయునని సంధ్యాభాష్యమందు చెప్పఁబడియున్నది. స్నానవస్త్రమును తానే నిష్పీడనముఁ జేయవలయునుగాని స్త్రీలచేత పిండించగూడదు. ద్వాదశినాడు, పూర్ణిమనాడు, అమావాస్యనాడు, శ్రాద్ధదినమందు, సంక్రాంతియందు, వస్త్రనిష్పీడనము చేయరాదు. వస్త్రమును ప్రక్షాళనము చేయగూడదు.